# మనసు

పద్మావతీ గంగాధర్

మనిషి, మెదడులోని చిన్న భాగం, అనంతంలోకి తొంగి చూడనూ గలదు. ఎన్నో విషయాలను స్వీకరించనూ గలదు, అనేక విషయాలను భద్రపర్చనూ గలదు. అలా దాచిన విషయాలను అనేక రకాలుగా మార్చనూ గలదు. ఎన్ని విషయాలను అది స్వీకరించ గలదో, ఎన్నిటిని అది భద్రపర్చ గలదో, ఎలా వాటిని మలచగలదో. ఎవరు చెప్పగలరు?

మనిషి కంటిలోని చిన్న భాగం, ఎంత దూరాన్నీ, ఎన్నో వస్తువులనూ చూడగలదు. కాని ఎలాంటిఅనుభూతిని ప్రతిసారీ అది పొంద గలుగుతుందో ఎవరు చెప్పగలరు?

మనిషి గుప్పెడు హృదయం అనేక స్పందనలకు నిలయమంటారు. ఏ స్పందన అగ్నికణికో, ఏ స్పందన మంచు తునకో ఎవరు చెప్పగలరు? ఆ గుప్పెడు గుండె ఎన్ని అగ్ని పర్వతాలకు ఆలయమో, ఎన్ని హిమాలయ పర్వతాలకు నిలయమో ఎవరు చెప్పగలరు?

రాముడు గుర్తుకు వచ్చినప్పుడల్లా యిలాంటి ఆలోచనలతో సతమతమవుతూంటాను.

వేసవికాలం, ఒకనాటి సాయంకాలం ఆఫీసునుంచి తిరిగొచ్చి, శ్రీమతియిచ్చిన కాఫీ తాగి, స్నానంచేసి, ఆరుబయట పడకకుర్చీలో, కాళ్ళు ముందున్న టేబుల్ పై పెట్టి, కళ్ళు మూసుకుని ఏదో ఆలోచిస్తున్నా.

"అమ్మా—" అనే జాలి పిలుపుకి కళ్ళు తెరచి చూసాను.

ఎదురుగా గేటుబయట, ఒకకుర్రాడు నిల్చొని ఉన్నాడు.






"ఎవరూ?—" అన్నాడు.

"ఆకలి—బాబూ—" అంది అదే జాలి గొంతుక మరీ జాలిగా, గేటుబైట నుంచే.

లోపలకు రమ్మన్నాను. వచ్చాడు. నిండా ఆరేళ్ళుకూడా ఉండవనిపించింది. అతడు కట్టుకున్న బట్టలు చిరిగి ఎంతో మురికిగా ఉన్నాయి. కాని అతడిముఖంలో ఎంతో ప్రశాంతత. కళ్ళల్లో ఎంతో ఆకర్షణ. అతడిని చూడగానే నాకుచాలా జాలి వేసింది. ఒక పెద్ద యింటి బిడ్డ దారితప్పి వచ్చాడనుకున్నాను.

"పేరేమిటి" అని అడిగాను.

"రాముడు—"

"మీదేవూరు—"

"తెలియదు—"

"మీ అమ్మ పేరు—"

"తెలియదు—"

"మీ నాన్న పేరు-"

"తెలియదు—"

"ఏమిటి—ఏమీ తెలియదంటావ్" కొంచెం గట్టిగా తెచ్చిపెట్టుకున్న కోపంతో అడిగాను

"నిజంగానే సార్—తెలియదుసార్ ఆకలిగా ఉందిసార్—" అన్నాడు జాలిగా.

ఆ పసి హృదయాన్ని నొప్పించినందుకు కొంచెం బాధ పడ్డాను.

మా మాటలువిని, ఎవరోనని బయటకువచ్చిన నా శ్రీమతి అతడినిచూస్తూ ఆశ్చర్యంగా ఒక క్షణం నిలబడిపోయింది. అలాంటిది అతడిలోని ఆకర్షణ.

లోపలకు తీసుకెళ్ళి, అన్నం పెట్టి తను తిరిగి వచ్చింది.

"ఎవరబ్బాయోనండీ—ఎంత అందంగా ఉన్నాడు! — దారి తప్పి వచ్చుంటాడు—ఆ తల్లిదండ్రులు ఎంత దుఃఖపడుతున్నారో—" కన్నీళ్ళ పర్యంతమై అన్నది.

నాకూ అలాగే అనిపించింది. వాడు చెప్పే పద్ధతిచూస్తే అతడు అబద్ధం, చెప్పటంలేదని పించింది. మాకు అప్పటికి ప్రసాద్ ఒక్కడే బిడ్డ. సంవత్సరం అయింది వాడు పుట్టి వాడిని ఆడించుతూ, యింట్లో జతగా ఉంటాడనీ, ఎవరైనా రాముడ్ని గురించి వెతుక్కుంటూ వచ్చినా, అతడిని గురించి ప్రకటన ఏదైనా పేపర్లలో వచ్చినా, అతడిని వాళ్ళకు అప్పజెప్పవచ్చుననీ, రాముడిని మా యింటిలోనే ఉండమందాం అనుకున్నాం.

అతడు భోజనంచేసి బయటకొచ్చి "వెళతా" నన్నాడు.

"ఎవరూ లేరన్నావు — ఎక్కడకు వెళతావ్"-అని అడిగాను.

"ఎవరూలేరు - మరి ఎక్కడ ఉండను?-" అన్నాడు.

"మా యింటిలోనే ఉండు-"అన్నా. పద్మకూడ "అవును- నీ యిష్టమొచ్చినంత కాలమే ఉండు-" అంది.


అలా ఆనాడు రాముడు మా యింటిలో ఉండి పోయాడు. మాలో ఒకడిగా కలిసి పోయాడు. మా పెద్దకొడుకులా యింటిలో తిరుగుతూ, ఎంతో యిదిగా ఉండేవాడు. తెలియనివాళ్ళు అతడు మా పెద్దబ్బాయే అనుకునే వారు. అలా రాముడు మా యింటిలో నాలుగు సంవత్సరాలున్నాడు.

పద్మ, వాళ్ళమ్మకు బాగుండక పోతే, ప్రసాదును తీసుకుని ఊరి కెళ్ళింది. నేనూ రాముడూకలసి వంటచేసేవాళ్ళం. నేను ఆఫీసునుండి తిరిగొచ్చేవరకూ, అతడు యింటిని కనిపెట్టుకునుండేవాడు.







మా కుటుంబానికి,
ఎన్నో కప్పుల కమ్మని
చిక్కని టీ--రుబికి
మా కృతజ్ఞతలు !




లిప్టన్
రుబి
డస్ట్

RD/2/1610/TL

అమ్మో- సీటుకి చేతిగుడ్డ కట్టిపోతే- సీట్లో కూర్చుండి గాతే బంగారంటి చేతిగుడ్డ తీసి జేబులో పెట్టుకొంటావుటయ్యా



ఒకనాటి సాయంకాలం, నేను బైట కూర్చొని పేపరు చదువుకుంటున్నా. రాముడు నెమ్మదిగా నా దగ్గరకొచ్చాడు.

"ఏం- రాం - బయటకెక్కడికైనా వెళ్లొస్తావ?-'' అని అడిగాను

"లేదుసార్-నేను వెళ్ళిపోతా-"

''వెళ్లి పోతావా!-''

"ఊఁ-" అన్నాడు తలొంచుకుని.

''ఎవరూ లేరన్నావ్-"

"అవునుసార్-ఎవరూలేరు-"

"అయితే ఎక్కడకు వెళతావ్-''

''అమ్మ దగ్గరకు-"

"అమ్మా?-"

"అవును-సార్-"

"అమ్మ ఎవరురా?-"

''మా అమ్మే సార్-''

"అమ్మ-నాన్న - ఎవరూ తెలియదన్నావ్-"

"అవి నిజమేసార్-మరి-మరి- అ అమ్మ-" నత్తులు కొడుతూ, ఒకనాడు -మా యింటికి వచ్చేముందు-అతడి జీవితంలో జరిగిన సంఘటనను గురించి చెప్పాడు.

o o o

అదొక మెయిన్‌రోడ్డు. ఆ మెయిన్ రోడ్డునుండి చీల్లోగుండా మరొకరోడ్డు అర ఒక ఫర్లాంగు దూరంలో నున్న రైల్వేస్టేషన్‌కు వెళుతుంది. ఆ రెండు రోడ్డులూ కలిసిన చోట, ఒకమూల మెట్ట చేను. ఆ చేలో ఒక మామిడిచెట్టూ, నుయ్యీ వున్నాయి. వచ్చే పోయే బండ్ల వాళ్ళు అక్కడ వాళ్ళబళ్ళు ఆపుకుని భోజనాలు చేస్తుంటారు. ఆ చుట్టూచేలల్లో పని చేసేవాళ్లు కూడ అక్కడకువచ్చే భోజనాలు చేస్తుంటారు. రాము వాళ్ల పెట్టిన అన్నం తింటూ, స్టేషన్‌లో పాడుకొంటూ, ఆడుకొంటూ పగలంతా నిశ్చింతగా గడిపేవాడు. రాత్రిళ్ళులో గా స్టేషనులో నిద్రపోయేవాడు. అలా రాముడి జీవితం సాఫీగా సాగిపోతూంది.






# 21 లక్షల క్రొత్త వ్యక్తులు గత సంవత్సరం డెట్ బిళ్లను వాడారు

## దీనికి ఒక ప్రబల కారణం వుంది- డెట్ యొక్క ఉజ్వలమైన ఉతుకు

ఇపుడు ముందుకంటే ఎంతో ఎక్కువ మంది డెట్ బిళ్ల యొక్క ఉజ్వలమైన ఉతుకును ఇష్టపడుతున్నారు, వారంటారు; ఇది మిరమిట్లు తెలుపును, ఎంతో ఎక్కువ పొదుపును ఇస్తుంది.

| ఉత్తమమైన డిటర్జెంట్ బిళ్లల వృద్ధి | |
|---|---|
| | క్రొత్త గ్రాహకులు |
| డెట్ బిళ్ల | 21,00,000 |
| రెండవ ఉత్తమ బిళ్ల | 14,00,000 |
| మొత్తము 49,00,000 క్రొత్త గ్రాహకులు | |
| మూలం : రిటైల్ స్టోర్ ఆడిట్ రిపోర్టు : జనవరి-డిసెంబర్, 1979 వాడకపు ఆధారం: 1 బిళ్ల, ప్రతి నెల, ప్రతి వ్యక్తి. | |

21,00,000 క్రొత్త వ్యక్తులు డెట్ బిళ్లను వాడకం మొదలెట్టారు.
మరి మీరు ?




డెట్ బిళ్ల
వాడండి
తెలుపును పొందండి

Shilpi-DM-14A/80 Tel

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కొరకు పోరాటం జరుగుతున్న రోజులు. రైళ్ళను ఆపటాలూ, ప్రభుత్వఆస్తినిధ్వంసం చేయటం, పోలీసుల కాల్పులూ, పరిస్థితులు చాలా తీవ్రంగా ఉన్నాయి. స్టేషనుకు పోలీసులు కాపలా, రాముడుకూడ స్టేషను దగ్గరకు వెళ్ళటానికి వీలులేదు. ప్రజలు భయపడి పోయారు. ఇదివరకటిలా, ఆ చెట్టుక్రింద మనుషులు ఉండటం లేదు. అక్కడ ఇండ్లు నిలుపుకోటం లేదు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది.

అలాంటి పరిస్థితుల్లో ఒకనాటి సాయంకాలం ఒకమ్మాయి వచ్చి ఆ చెట్టు క్రింద కూర్చొన్నది. అప్పుడు రాముడు ఒక్కడే అక్కడ ఉన్నాడు. ఆమెకు యిరవైయైదు సంవత్సరాలకు పైనుండవచ్చు, అందంగా ఉంది. ముఖంచూడగానే పెద్దింటి ఆడబడుచు అని పిస్తుంది. శోకమూర్తిలా కూర్చొన్నది రామువంక చూడనుకూడ చూడలేదు. మొదట్లో, రాము ఆమెనుచూచి భయపడ్డాడు.అందువల్ల మామూలుగా అందరినీ అడిగినట్టు డబ్బు అడగలేదు. ఇద్దరూ అలాగే కూర్చొనుండి పోయారు.

చీకటి పడింది. ఆమె ఆయాస పడుతూంది. రాము పడుకున్నాడు. ఆమెకు ఆయాసం ఎక్కువవుతూంది. రాముకు ఆమె ఏమవుతుందోనని భయపడ్డాడు. అయినా మాట్లాడటానికి భయం. అలాగే బిక్కుబిక్కుమంటూ పడుకొన్నాడు.

ఆమె పమిట జారింది. వంటిపై బట్టలున్నవో, లేవో తెలుసుకోలేని పరిస్థితిలో ఉంది ఆమె. జాకెట్టు అంతా తడిసింది. అంతా చూస్తున్న రాము భయపడి కళ్ళు మూసుకున్నాడు. ఆకలివల్ల నిస్సారంగా ఉండటంతో వెంటనే నిద్రపోయాడు. ఎవరో తన ప్రక్కన పడుకుని తనపై చేయివేసి నట్టనిపించి కళ్ళు తెరచి చూసాడు. ఆమె, పమిట లేదు. జాకెట్టు విప్పి ఉంది, భయపడి జరుగబోయాడు. కాని ఆమె వెంటనే, అతడిని తనకు దగ్గరగా లాక్కొని, తన స్తనాన్ని అతడి నోటిలో పెట్టింది. పసిపాపలా రాము పాలు తాగాడు. మరొక ప్రక్క పాలుకూడ యిచ్చింది. ఆమె తపన తగ్గింది. అక్కడనుంచి కొంచెం దూరంగా వెళ్ళి కూర్చొన్నది.

రాముకు అయోమయంగా ఉంది. కడుపు నిండింది. అర్థం గాని ఆలోచనలతో హాయిగా నిద్ర పోయాడు. తెల్లవారుతుండగా మెలుకువ వచ్చింది. ఆమె అక్కడ లేదు."

"కన్నతల్లి ఎవరో ఎరుగని నేను, ఆ తల్లిని మరచిపోలేను – ఆ అమ్మ ఎక్కడుందో వెతుక్కుంటూ వెళతా – నా అమ్మ నాకు తప్పక ఎప్పుడో ఒకప్పుడు కన్పిస్తుంది — తప్పక కన్పిస్తుంది—'' అన్నాడు కన్నీళ్ళతో.

అది, ఒకనాడు రాము వాడి భాషలో చెప్పింది. నేను యీనాడు నా పరిభాషలో మీకు చెప్పాను, రాము, ఆమెను వెతుక్కుంటూనే ఆనాడు, మా యింటికి వచ్చుండాలి–రాములాంటి మనిషి కన్పించినప్పుడూ వాడు గుర్తుకు వచ్చినప్పుడూ–విచిత్రానుభూతితో నేనుముందు గానే చెప్పిన ఆలోచనలతో సతమతమవుతుంటాను. □



# ప్రేమసింహాసనం



## యద్దనపూడి సులోచనారాణి

**30** సీరియల్

సుధీర్‌కి మళ్ళీ మెలకువ వచ్చేసరికి తను హాస్పిటల్‌లో బెడ్‌మీద వున్నట్టు మెల్లగా అర్థం అయింది.

'సుధీ' తల్లిగొంతు విన్పిస్తోంది.

'అమ్మా' అస్పష్టంగా అన్నాడు తను.

"సుధీ" అహల్యమ్మగారు ఏడుపుగొంతుతో పిలిచింది" ఎలావున్నావురా నాయనా' అంటోంది.

"బాగానేవున్నానమ్మా. అమ్మా నువ్వు.... నువ్వు...నాదగ్గరకు వచ్చావు కదూ," అన్నాడు. అతని కళ్ళు మూతలు పడుతున్నాయి. "అవును తండ్రీ అవును" అంటోంది ఆవిడ.

అరగంట తర్వాత అతనికి మళ్ళీ మెలకువ వచ్చింది. ఈసారి పూర్తిగా స్పృహవచ్చింది. కళ్ళు, చేతులు కదిపి చూసాడు. అవి వాపుగా వున్నా బాగానే కదులుతున్నాయి. అతనికి క్రమంగా, వానలో వెళుతున్న తన కారుకి యాక్సిడెంట్ అయిన సంగతి గుర్తుకు వచ్చింది.

అతను కళ్ళు తెరిచాడు. అక్కడ తల్లి, మేనమామ, అత్తయ్య, విమల, డి. పి. అన్నయ్య అందరూ వున్నారు.